

ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్న గున్కుల్ గ్రామస్తులు



ఎమ్మెల్యేకు ఫొటోను బహూకరిస్తున్న బూర్గుల్ గ్రామస్తుడు

# నేను.. మీ నియోజకవర్గ బిడ్డను

- కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు నాన్‌లోకల్
- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- మరోసారి ఆశీర్వదించండి
- నిజాంసాగర్ మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం

నిజాంసాగర్, నవంబర్ 8: 'నేను మీ నియోజకవర్గ బిడ్డను.. జుక్కల్ మండలం డోన్‌గావ్ గ్రామానికి చెందిన వాడిని.. ప్రభుత్వ ఉద్యోగం వదిలి ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చా.. ఆశీర్వదించి గెలిపించండి..' అని జుక్కల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హన్మంత్‌షిండే ఓటర్లను అభ్యర్థించారు. జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజుతో కలిసి మహ్మద్‌నగర్ మండలంలోని హసన్‌పల్లి, నర్వ, గున్కుల్, బుర్గుల్, తున్కిపల్లి గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు వలస వచ్చిన నాయకులన్నారు. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని గుర్తించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం పింఛన్లను దశల వారీగా పెంచుతుందని తెలిపారు. రైతుబంధు డబ్బులను కూడా ఎకరానికి రూ.16వేల వరకు పెంచుతామని, రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తామని అన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో 65 ఏండ్లలో జరగని అభివృద్ధి కేవలం పదేండ్లలో జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించినట్లు గుర్తుచేశారు. మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, సీడీసీ చైర్మన్ గంగారెడ్డి, సొసైటీ చైర్మన్ వాజిద్‌అలీ, వైస్ ఎంపీపీ మనోహర్, నర్సింహారెడ్డి, హరీన్, సంగమణి, రాములు నర్సింహులు, మాలిష్ రాజు, సురేశ్, నరేశ్, అఫ్జల్, జీవన్, మనీశ్‌రెడ్డి, చందర్, విఠల్, లింగాల శంకర్, ఆమేర్, మొహీజ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే హన్మంత్‌షిండేకు మద్దతు తెలుపుతూ గున్కుల్‌లో యువకుల నినాదాలు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నర్వ సర్పంచ్, గ్రామస్తులు

## 14 సెట్ల నామినేషన్లు దాఖలు




ఎమ్మెల్యే షిండే తరపున నామినేషన్‌ను దాఖలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

మద్నూర్, నవంబర్ 8: జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గానికి బుధవారం జోరుగా నామినేషన్లు దాఖలయ్యాయి. తొమ్మిది మంది అభ్యర్థులు 14 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజీబ్ తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి హన్మంత్‌షిండే తరపున పార్టీ నాయకులు నామినేషన్ దాఖలు చేశారు. పదో తేదీ వరకు నామినేషన్లు వేయడానికి గడువు ఉన్నదని ఆయన తెలిపారు. నామినేషన్ సెంటర్ వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీ




పిట్లంలో వాహనాలను తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు

పిట్లం, నవంబర్ 8: మండలకేంద్రంలోని జాతీయ రహదారిపై అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల తనిఖీ బృందం అధికారులు బుధవారం విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా తనిఖీ బృందం అధికారి లాల్ మహ్మద్ మాట్లాడుతూ.. వాహనదారులు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. తనిఖీ బృందానికి సహకరించాలని కోరారు. ఆయనవెంట పిట్లం ఏఎస్సై లింబాద్రి, హెడ్‌కానిస్టేబుల్ సాయాగౌడ్, సిబ్బంది ఉన్నారు.

## ఫిజియోథెరపీతో సత్ఫలితాలు



వ్యాయామం చేయిస్తున్న డాక్టర్ విశాలాక్షి

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 8: దివ్యాంగ చిన్నారులకు ప్రతి రోజూ ఫిజియోథెరపీ చేయిస్తే సత్ఫలితాలు వస్తాయని డాక్టర్ విశాలాక్షి అన్నారు. మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో దివ్యాంగ విద్యార్థులకు బుధవారం ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విశాలక్షి మాట్లాడుతూ.. దివ్యాంగులను ప్రతిఒక్కరూ ఆదరించాలని అన్నారు. భవిత సెంటర్‌లో నిర్వహించే ఫిజియోథెరపీ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాం, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# 'స్థానికుడైన హన్మంత్‌షిండేను ఎమ్మెల్యేగా గెలిపించాలి'



పెద్ద టాక్లీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

డోంగ్లీ, నవంబర్ 8: స్థానికుడైన బీఆర్ఎస్ జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండేను గెలిపించాలని డీసీసీబీ డైరెక్టర్ రాంపటేల్ అన్నారు. మండలంలోని పెద్ద టాక్లీ గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్‌పటేల్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే షిండే ముందువరుసలో ఉంటారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డోంగ్లీ మండల అధ్యక్షుడు శశాంక్ పటేల్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ దిగంబర్‌రావు పటేల్, విండో వైస్ చైర్మన్ విజయ్ పటేల్, విండో మాజీ చైర్మన్ అశోక్ పటేల్, నీలకంఠ్‌రావు పటేల్, నాయకులు ఆనంద్ పటేల్, హన్మంత్‌రావు పాటిల్, వసంత్‌రావు పాటిల్, అజర్ పటేల్, అహ్మద్ హుస్సేన్, మాణిక్ పుండే, మధుకర్ పాటిల్, లాలు నక్కేవార్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు షిండే నామినేషన్

డోంగ్లీ, నవంబర్ 8: జుక్కల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా హన్మంత్‌షిండే శుక్రవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మద్నూర్‌లోని ఎన్నికల రిటర్నింగ్ కేంద్రంలో ఆయన తన నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తారని బీఆర్ఎస్ నాయకులు బుధవారం తెలిపారు.

## విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత

బీబీపేట్, నవంబర్ 8 : మండల కేంద్రానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి భరత్ చదువు కోసం ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి బుధవారం రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. విద్యార్థి ఆర్థిక పరిస్థితి బాగలేకపోవడంతో ఫీజు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నామని జనగామ గ్రామానికి చెందిన ఎస్ఆర్ ఫౌండేషన్‌ను సంప్రదించగా.. వెంటనే స్పందించిన తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సైదుగారి అశోక్‌గౌడ్, ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి

## ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన



ఓటును వినియోగించుకుంటున్న విద్యార్థులు

పెద్దకొడప్‌గల్, నవంబర్ 8: మండలంలోని కాటేపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎన్నికలపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే పాఠశాల పాలక మండలి ఎన్నికలను నిర్వహించామని తెలిపారు. తల్లిదండ్రులు కూడా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కిషన్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.